TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 118 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.22.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




"శ్రీ కృష్ణ, కార్తికేయ,దత్తాత్రేయ,హనుమాన్ విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం
" తేదీ నవంబర్ 24,25,26, శ్రీ కిషన్ మహారాజ్ శ్రీ నవశక్తి దుర్గామాత మందిరం ఆదిలాబాద్

# రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: హైదరాబాద్‌లో విలువైన భూములపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కన్ను పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కె తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. రూ.ఐదు లక్షల కోట్ల భూ కుంభకోణానికి తెరలేపారని సంచలన ఆరోపణలు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ (హెచ్ఐఎల్‌టీపీ) పేరుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.ఐదు లక్షల కోట్ల భూకుంభకోణానికి పాల్పడాలని చూస్తున్నారని అన్నారు. భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద భూ కుంభకోణమని కేటీఆర్ అభివర్ణించారు.

ఈ విధానం ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉండే రాజకీయ మధ్యవర్తులు, బంధువులు, రియల్ ఎస్టేట్ గ్రూపులకు లబ్ధి చేకూర్చేందుకే రూపొందించబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణ, మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెచ్ఐఎల్‌టీపీ వాస్త వానికి వేలాది ఎకరాల పారిశ్రామిక భూములను అత్యంత తక్కువ ధరకు బహుళ-ఉపయోగ విలువైన రియల్ ఎస్టేట్‌గా మార్చడానికి రూపొందించబడిందని అన్నారు. ఇది కేవలం ప్రభుత్వ విధానం మాత్రమే కాదనీ, రూ.ఐదు లక్షల కోట్ల కుంభకోణం కోసం రూపొందించిన బ్లూప్రింట్ ఆరోపించారు. దీనిద్వారా సీఎం రేవంత్‌రెడ్డి రూ.40 వేల కోట్ల నుంచి రూ.50 వేల కోట్ల వరకు కొల్లగొట్టాలని చూస్తున్నారని వివరించారు. పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణ ముసుగులో, రేవంత్‌రెడ్డి భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద భూ కుంభకోణానికి తెరలేపారని అన్నారు.

### ఆ భూములకు బహిరంగవేలం నిర్వహించాలి

హైదరాబాద్‌లోని బాలానగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, అజామాబాద్‌తోసహా కీలకమైన పారిశ్రామిక క్లస్టర్లలో ఉన్న సుమారు 9,292 ఎకరాల విలువైన భూమిని క్రమబద్ధీకరించడానికి ఈ విధానాన్ని ప్రభుత్వం తెచ్చిందని కేటీఆర్ చెప్పారు. ఈ భూముల మార్కెట్ విలువ ప్రస్తుతం ఎకరాకు రూ. 40 కోట్ల నుంచి రూ.50 కోట్ల వరకు ఉందని వివరించారు. దీని విలువ మొత్తం రూ.4.50 లక్షల కోట్ల నుంచి రూ.ఐదు లక్షల కోట్ల మధ్య ఉంటుందని చెప్పారు. ఆ భూములను రేవంత్‌రెడ్డి కేవలం ప్రభుత్వ విలువలో 30 శాతానికే అప్పగించాలని చూస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు, ఎస్ఆర్ఓ రేట్ల కంటే 100 శాతం నుంచి 200 శాతానికి అధికంగా వసూలు చేయాలని చట్టం చేశామని గుర్తు చేశారు.

ఆ చట్టాన్ని సవరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 శాతానికే కట్టబెట్టాలని చూస్తోందన్నారు. ఎందుకు? ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరికి లాభం చేకూర్చడానికి? అని కేటీఆర్ ప్రశ్నించారు. మార్కెట్ ధరలు, ఎస్ఆర్ఓ విలువ కంటే నాలుగైదు రెట్లు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. కనీసం ఎస్ఆర్ఓను కూడా పూర్తిగా వసూలు చేయడం లేదన్నారు. ప్రభుత్వానికి డబ్బు అవసరమైతే ఆ భూములను బహిరంగ వేలం వేయాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్ వ్యక్తులకు ప్రయోజనం కలిగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరైంది కాదన్నారు.

### ముందస్తు ఒప్పందంలో భాగమే ఈ విధానం

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా అనేక మంది భూ యజమానులు, బ్రోకర్లు అత్యంత తక్కువ ధరలకు క్రమబద్ధీకరణ కోసం తనను సంప్రదించారని కేటీఆర్ అన్నారు. అయితే తాము ఆ ప్రతిపాదనలను తిరస్కరించామని చెప్పారు. ప్రభుత్వ భూమిని ప్రయివేట్ వ్యక్తుల ప్రయోజనం కోసం చౌకగా ఇవ్వలేమన్నారు. ఈ విధానాన్ని ప్రభుత్వం ఆమోదించే వేగం అత్యంత అనుమానాస్పదంగా ఉందన్నారు. ఏడు రోజుల్లో దరఖాస్తుల స్వీకరణ, ఏడు రోజుల్లో ఆమోదం, 45 రోజుల్లో పూర్తి క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పడంపై అనుమానం వ్యక్తం చేశారు. రూ.లక్షల కోట్ల విలువైన భూముల అంశంలో ఎందుకీ తొందర అని ప్రశ్నించారు.




రేవంత్‌రెడ్డి సోదరులు, అనుచరులు, మధ్యవర్తులు ఇప్పటికే ఈ భూముల కోసం ముందస్తు ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ఐఎల్‌టీపీని ఏటీఎంగా మార్చిందన్నారు. దీనివెనుక ఉన్న ఉద్దేశం పట్టణాభివృద్ధి కాదనీ, ఎంపిక చేసిన కొద్దిమందిని పెద్దఎత్తున ధనవంతులుగా మార్చడమేనని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలన కంటే రియల్ ఎస్టేట్ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ, మెట్రోరైల్, హెచ్‌సీయూ భూములు ఇప్పుడు 9,292 ఎకరాల పారిశ్రామిక భూముల రేవంత్‌రెడ్డి దృష్టిసారించారని వివరించారు.

### నన్ను అరెస్టు చేసే ధైర్యం చేయరు

ఫార్ములా ఈ కారు రేస్‌కు సంబంధించి తాను ఎలాంటి తప్పు చేయలేదని కేటీఆర్ చిట్‌చాట్‌లో అన్నారు. లైడిటెక్టర్ టెస్టుకు సిద్ధమేనని గతంలోనే ప్రకటించానని గుర్తు చేశారు. తనను అరెస్టు చేసే ధైర్యం సీఎం రేవంత్‌రెడ్డి చేయబోరని చెప్పారు. ఆ కేసులో ఏమీ లేదని తెలుసన్నారు. విచారణకు గవర్నర్ అనుమతి అవసరం లేకున్నా పంపించారని అన్నారు. గవర్నర్ లీగల్ ఓపీనియన్ ఓసం పంపడంతో పది వారాల సమయం పట్టిందన్నారు. ఈ అంశాన్ని సాగదీయాలని రేవంత్‌రెడ్డి చూస్తున్నారని చెప్పారు. దానం నాగేందర్‌తో రాజీనామా చేయించి కడియం శ్రీహరిని కాపాడే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు.

### బీజేపీ స్పందించాలి

ఇందిరమ్మ ఇండ్లు, స్మశాన వాటికలకు కూడా స్థలం లేని హైదరాబాద్‌లో, ప్రభుత్వం ప్రజల ఆస్తులను ప్రయివేట్ వ్యక్తులకు అప్పగిస్తోందని కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని, ప్రజా సంక్షేమం కోసం ఉపయోగించాలని సూచించారు. లేదంటే ముంబయి మాదిరిగా బహిరంగ వేలం వేయాలని కోరారు. ప్రభుత్వం 50 శాతం భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని, మిగిలిన 50 శాతం క్రమబద్ధీకరించాలని అన్నారు. కానీ కాంగ్రెస్ వంద శాతం భూమిని చౌక ధరలకు క్రమబద్ధీకరించాలని చూస్తోందన్నారు. ఇది ఆమోదయోగ్యం కాదన్నారు. ఈ అంశంపై స్పందించాలని బీజేపీని కేటీఆర్ డిమాండ్ చేశారు.

బీజేపీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, దీన్ని వ్యతిరేకించాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వం నడుస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.ఐదు లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తిని దోచుకోవడానికి ప్రయత్నిస్తోందని చెప్పారు. ప్రజలు ప్రశ్నించాలని కోరారు. ఈ భూములపై ప్రజల్లో చైతన్యం పెంచుతూనే న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీమంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా, పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, నాయకులు తుల ఉమ, క్రిశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌వన్నీ అబద్ధాలే




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రగతికి అడ్డుపడుతూ, పారిశ్రామికవేత్తల్ని బెదిరించే ధోరణిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు మాట్లాడటం సరికాదని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీశాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సౌకర్యాల కల్పనా సంస్థ (టీజీఐఐసీ) నుంచి పరిశ్రమల స్థాపన కోసం పారిశ్రామికవేత్తలు గతంలో భూములు కొనుగోలు చేశారని తెలిపారు. కాలక్రమంలో ఆ పరిశ్రమలు జనావాసాల మధ్యకు రావడం, కాలుష్య కారణాలతో అనేక పరిశ్రమలు మూతపడ్డాయని వివరించారు. ఆ భూములు ఇప్పటికీ పారిశ్రామిక జోన్ పరిధిలో ఉన్నాయనీ, వాటిని ఇతర వాణిజ్య, గృహ అవసరాలకోసం వినియోగించుకొనే అవకాశం కల్పిస్తూ, జోన్ మార్పును సూచిస్తూ ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకుందని తెలిపారు. దానికోసం 80 అడుగుల వెడల్పు రోడ్డు ఉన్న భూముల జోన్‌మార్పు కోసం 50 శాతం, అంతకంటే తక్కువ వెడల్పు ఉన్న రోడ్డుకు అనుసంధానంగా ఉన్న భూములకు 30 శాతం మేరకు కన్వర్షన్ కోసం ఇంపాక్ట్ చార్జీలు నిర్ణయించామన్నారు.

దీనివల్ల పారిశ్రామికవేత్తలకు, ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందనే ఉద్దేశ్యంతోనే ఈ పాలసీ తెచ్చామన్నారు. అంతేతప్ప ఇది భూముల్ని అమ్ముకోవడం కాదని వివరణ ఇచ్చారు. 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం అజామాబాద్ సహా పలు పారిశ్రామిక ప్రాంతాల్లోని లీజు భూముల్ని క్రమబద్ధీకరించేందుకు మూడు జీవోలు తెచ్చిందని గుర్తుచేశారు. మాజీ మంత్రి కేటీఆర్ లీజు భూముల క్రమబద్ధీకరణ, సొంత భూముల కన్వర్షన్‌కు తేడా తెలియని అవివేకి అని విమర్శించారు. లక్షల కోట్ల కుంభకోణానికి ప్రభుత్వం పాల్పడుతోందనీ, దానికోసం సీఎం కుటుంబసభ్యులు ఇప్పటికే ఎంఓయూలు చేసుకున్నారంటూ కేటీఆర్ నోటికొచ్చినట్టు దుష్ప్రచారం చేస్తూ, ప్రజల్లో ఆందోళన రేకెత్తించాలని ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం పరిశ్రమలకు లీజుకిచ్చిన భూములపై యాజమాన్య హక్కులు కల్పిస్తూ 'ఫ్రీహోల్డ్' రైట్స్ పేరిట 2023 ఆగస్టులో మూడు ఉత్తర్వులు ఇచ్చింది వారి ప్రభుత్వ హయాం లోనేనని స్పష్టం చేశారు. శుక్రవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు.


మాజీ మంత్రి కేటీఆర్ చేసిన ఆరోపణలను ఆధారాలతో సహా తిప్పికొట్టారు. కేటీఆర్ చెప్తున్న 9,292 ఎకరాల భూమిలో పరిశ్రమలకు ప్లాటింగ్ చేసి కేటాయించిన భూమి 4,740 ఎకరాలు మాత్రమేననీ, మిగిలిన భూమి రోడ్లు, డ్రెయినేజి వంటి మౌలిక సదుపాయాల కల్పనకు టీజీఐఐసీ వినియోగించిందని తెలిపారు. పారిశ్రామికాభివృద్ధి కోసం భూ కేటాయింపులు ఒక్కరోజులో చేసినవి కాదనీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇచ్చినవేనని చెప్పారు. ఆజమాబాద్, కూకట్‌పల్లి, హాఫీజ్‌పేటల్లోని పరిశ్రమల భూములను ఫ్రీ హోల్డ్ పేరిట యాజమాన్య హక్కులు కల్పించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేన్నారు. దానికోసం 2023 ఆగస్టు 29 ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్ట్‌మెంట్, జీఓ ఎంఎస్ 19, 20, 21 లను కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే జారీ చేశారని వివరించారు. తాము ఆ భూములకు కన్వర్షన్ అవకాశం మాత్రమే కల్పిస్తున్నామనీ, ఈనెల 17 న జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో ఇంపాక్ట్ పీజు నిర్ణయం జరిగింద న్నారు. 2023లో ఎన్నికలకు నాలుగు నెలల ముందు పారిశ్రామిక వాడల్లోని భూములకు ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించినప్పుడు వారు ఎన్ని లక్షల కోట్లు వసూలు చేసు కున్నారో చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ప్రశ్నించారు.

పరిశ్రమల యజమానులు హక్కుల పొందాలంటే రిజిస్ట్రేషన్ విలువపై 100 శాతం చెల్లించాలని, అవి చేతులు మారితే 200 శాతం ఫీజులు కట్టాలని లీజు భూములకు జీవోలు ఎవరిచ్చారని అడిగారు. అందరూ దరఖాస్తులు చేసుకుంటే భూముల కన్వర్షన్ ఇంపాక్ట్ ఛార్జీల వల్ల రూ.4 వేల నుంచి రూ.5 వేల కోట్ల ఆదాయం ప్రభు త్వానికి వస్తుందని భావిస్తున్నామనీ, యాజమాన్య హక్కులు లేనివారు కన్వర్షన్‌కు దరఖాస్తు చేసుకోలేరని వివరణ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు రాష్ట్రంలో ఆర్థిక అరాచకత్వానికి పాల్పడి వెళ్లి పోతే, రెండేండ్లుగా దాన్ని సరిదిద్దుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఔటర్ రింగ్‌రోడ్ (ఓఆర్ఆర్) లోపల ఉన్న పరి శ్రమలను వెలుపలకు తరలిస్తామని మొదటి నుంచి చెప్తున్నామన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షిం చేందుకు కొన్ని రాష్ట్రాలు ఎకరం భూమిని 99 పైసలకే కేటాయించి, 20 ఏండ్లపాటు విద్యుత్, పన్ను రాయితీలను ఇస్తున్నాయని చెప్పారు. కానీ తెలంగాణలో భూముల విలువ ఎక్కువ, లభ్యత తక్కువగా ఉన్నందున దానికి అనుగుణంగానే విధాన నిర్ణయాలు తీసుకుంటున్నామని వివరించారు.

# బంగ్లాదేశ్‌లో భూకంపం..ఆరుగురు మృతి

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: పొరుగుదేశం బంగ్లాదేశ్ ను భారీ భూకంపం కుదిపేసిన విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో 5.7 తీవ్రతతో భూమి కంపించింది. ఈ భూకంపం ధాటికి ఢాకాలో ఇప్పటి వరకూ ఆరుగురు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. గోడ కూలి ముగ్గురు, బిల్డింగ్ రూఫ్ కూలి ముగ్గురు మరణించినట్లు తెలిపింది. ఢాకాకు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న నర్సింగ్‌డిలో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు వెల్లడించింది. మరోవైపు ఈ ప్రకంపనల ధాటికి భారత్‌లోనూ భూమి కంపించింది. కోల్‌కతా సహా ఉత్తర భారతంలో ప్రకంపనలు నమోదయ్యాయి. కోల్‌కతాలో ఉదయం 10:10 గంటల సమయంలో కొన్ని సెకన్ల పాటూ భూమి కంపించింది. బెంగాల్‌లోని కూచ్‌బెహార్, దక్షిణ్, ఉత్తర దినాజ్‌పూర్ సహా పలు ప్రాంతాల్లో ప్రకంపనలు సంభవించాయి. గువాహటి, అగర్తల, షిల్లాంట్ వంటి నగరాల్లోనూ భూమి కంపించింది. ఈ భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఒక్కసారిగా ఇళ్ల నుంచి బయటకు పరుగులుతీశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# హైదరాబాద్‌లో రాష్ట్రపతి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్ తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం ఆమె రాజ్‌భవన్ చేరుకుని అక్కడే లంచ్ అనంతరం కొద్ది సేపు విశ్రాంతి తీసుకున్నారు. అక్కడ్నుంచి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం చేరుకుని అక్కడ భారతీయ కళా మహోత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమం అనంతరం ఆమె తిరిగి రాజ్‌భవన్ చేరుకుని అక్కడే రాత్రికి బస చేయనున్నారు. శనివారం ఉదయం అక్కడే అల్పాహారాన్ని తీసుకుని ఆమె ఉదయం 9.30 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి పుట్టపర్తికి వెళ్లనున్నారు.

# రేపు జీ20 సదస్సు..దక్షిణాఫ్రికా చేరుకున్న పీఎం మోడీ



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: జీ20 సమావేశం నేపథ్యంలో భారత్ ప్రధాని మోడీ దక్షణాఫ్రికా చేరుకున్నారు. విమానాశ్రయంలో సాంస్కృతిక ప్రదర్శన బృందం పీఎం మోడీకి ఘన స్వాగతం పలికింది. జోహెన్స్ బర్గ్ వేదికగా రెండు రోజుల పాటు జీ20 శిఖరాగ్ర సమావేశం జరగనుంది. ఇండోనేషియా, భారతదేశం, బ్రెజిల్ అధ్యక్ష పదవుల తర్వాత, గ్లోబల్ సౌత్ నిర్వహిస్తున్న వరుసగా నాల్గవ జీ20 సమావేశం ఇది. దక్షిణాఫ్రికాకు ముందు, జీ20 అధ్యక్ష పదవులను బ్రెజిల్ (2024), భారతదేశం (2023), ఇండోనేషియా (2022) నిర్వహించాయి. కాగా, ఈ సమావేశానికి అమెరికా అధ్యక్షుడు హాజరకావడంలేదని వైట్‌హౌస్ కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొన్న విషయం తెలిసిందే.

# పౌల్ట్రీ ఎగ్జిబిషన్‌కు సీఎంను ఆహ్వానించిన ప్రతినిధులు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పౌల్ట్రీ ఇండియా ప్రతినిధులు అహ్వానించారు. నగరంలోని హైటెక్స్‌లో నవంబర్ 25 నుంచి 28 వరకు పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ 2025 జరగనుంది. ఈ మేరకు శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఎగ్జిబిషన్‌కు రావాలని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ కోరారు. సీఎంను కలిసిన వారిలో శ్రీకాంత్, జిఎంకె జి ఆనంద్, కె మోహన్ రెడ్డి, వి నరసింహారెడ్డి, జికె మురళి తదితరులు ఉన్నారు.

# అధికారుల సమిష్టి కృషికి నిదర్శనంగానే అవార్డులు, రివార్డులు లభిస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్


హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇటీవల జిల్లాకు లభించిన 'జల సంచాయ్ – జనభాగిదారి' అవార్డు సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జల సంరక్షణలో అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ప్రజల భాగస్వామ్యమే ఈ అవార్డుకు కారణం అన్నారు. లక్ష్యాలను సమయానికి చేరుకోవడమే కాకుండా, అమలు విధానంలో పారదర్శకత చూపడంతోనే రాష్ట్ర స్థాయిలో జిల్లా ముందంజలో నిలిచింది అని పేర్కొన్నారు. జిల్లాలో భూగర్భ జలాల సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి నిల్వ ప్రాజెక్టులు, ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలలో అధికారులు అద్భుతంగా పని చేశారని కొనియాడారు. ముందుముందు ఇదే ఉత్సాహం కొనసాగించాలని సూచించారు. పలువురు క్షేత్రస్థాయి ఉద్యోగులు మాట్లాడుతూ, అత్యల్ప సమయంలో సమర్థవంతంగా కార్యక్రమాలు పూర్తి చేయడానికి కలెక్టర్ మార్గనిర్దేశం ముఖ్య కారణమని తెలిపారు. అనంతరం కలెక్టర్ కేక్ కట్ చేసి, అవార్డు సాధనలో సేవలందించిన అధికారులకు శాలువాలు చుట్టి సన్మానం చేసి, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం 18 ఫాగింగ్ యంత్రాలను మండల స్థాయిలో ఎంపీఓలకు కలెక్టర్ పంపిణీ చేశారు. వర్షాకాలంలో దోమల నిర్మూలనకు వీటిని సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఆర్డీవో విజయలక్ష్మి, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఎంపీడీవోలు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్.


నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను సన్మానిస్తున్న ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్


డిఆర్డిఏ పిడి విజయలక్ష్మి సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జలసంచాయ్–జనభాగీదారీ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఇటీవలి న్యూఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా స్వీకరించినందున, శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. డిఆర్డిఓ విజయలక్ష్మిని ఎమ్మెల్యే సన్మానించి, అభినందించారు. అంతకుముందు పలువురు ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు ప్రతిష్టాత్మక అవార్డు రావడంలో అధికారుల కృషి విలువైనదని అన్నారు. మున్ముందు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ జిల్లా జాతిని మరింత నిలిపేలా తోడ్పాటును అందించాలని తెలిపారు.

# దేశంలోనే నంబర్‌వన్ ఆస్పిరేషనల్ బ్లాక్‌గా నార్నూర్ నిలవాలని కేంద్ర పర్యవేక్షణ అధికారి ప్రీతి మీనన్ అన్నారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్నూర్ ఆస్పిరేషనల్ బ్లాక్ పురోగతిపై ఆమె జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర పర్యవేక్షణ అధికారి మాట్లాడుతూ, నార్నూర్ బ్లాక్ దేశవ్యాప్తంగా టాప్–5 ఆస్పిరేషనల్ బ్లాక్‌లలో నిలవడం గర్వకారణమని అన్నారు. సమన్వయం, ప్రణాళికతో పని చేస్తే దేశంలోనే మొదటి స్థానాన్ని సాధించగల సామర్థ్యం నార్నూర్‌కు ఉందని అభిప్రాయపడ్డారు. ఇందుకు కేంద్రం తరఫున అవసరమైన సాంకేతిక, పరిపాలన సహకారం అందించబడుతుందని తెలిపారు. అలాగే రాష్ట్రపతి, ప్రధానమంత్రి చేతుల మీదుగా జాతీయ పురస్కారాలు అందుకున్న కలెక్టర్ రాజర్షి షాను ఆమె అభినందించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, నార్నూర్ మండలంలో లబ్ధిదారుల ఆధారంగా మహువ లడ్డు యూనిట్, వెదురు ఉత్పత్తుల యూనిట్ల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేశామని చెప్పారు. ఎన్జీవో సహకారంతో డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేసినట్టు, అలాగే ట్రైబల్ మ్యూజియం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. నార్నూర్‌లో AI–ఆధారిత బోధన, ఇంగ్లీష్ మీడియం ప్రత్యేక తరగతులను ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, హౌసింగ్, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, తాగునీటి సరఫరా తదితర రంగాల పురోగతిపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు. సమీక్షకు ముందు కేంద్ర పర్యవేక్షణ అధికారి, కలెక్టర్ మహువ లడ్డు, వెదురు ఉత్పత్తుల ప్రదర్శన స్టాళ్లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీవో యువరాజ్ మర్మాట్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజేశ్వర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, జిల్లా వైద్యారోగ్య అధికారి డా. నరేందర్, నీతి ఆయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్‌తో పాటు విద్య, వైద్యం, హౌసింగ్, పంచాయతీ రాజ్, నీటి సరఫరా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్....

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి నవంబర్ 21 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం లో మండలంలోని అయ గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల ను పదిమంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, ఈ కార్యక్రమంలో తహశీల్దార్, శ్రీకాంత్, బీజేపీ మండల అధ్యక్షులు, బర్కుంట నరేందర్, తాజా మాజీ, పాల్గొన్నారు సర్పంచులు చేన్న మహేష్, కాంట్రాక్టర్ వినోద్ రెడ్డి, ,ఎంపీటీసిలు, మండల నాయకులు , కార్యకర్తలు , రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

# కలెక్టర్, అభిలాష అభినవ్ ను సన్మానించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్.





నిర్మల్ జిల్లా నవంబర్ 21 అమృత్ తెలంగాణ నిర్మల్ కలెక్టరేట్లో జలసంచాయ్– జనభాగీదారీ అవార్డునులి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,కు ఇటీవలి న్యూఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా అవార్డును అందుకున్న సందర్భంగా శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్,లి కలెక్టర్ ను డిఆర్డిఓ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లమడ మాజీ సర్పంచ్ చెన్న మహేష్, కాంట్రాక్టర్ వినోద్ రెడ్డి, పాల్గొన్నారు

# పిల్లల హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి : రాష్ట్ర చైల్డ్ కమిషన్ చైర్‌పర్సన్ సీత దయాకర్ రెడ్డి






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి

పిల్లల రక్షణ, భద్రత, విద్య, ఆరోగ్యం, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ సీత దయాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల బాలల భద్రత, బాల్య వివాహాల నియంత్రణ, పోక్సో చట్టం అమలు, చైల్డ్ ప్రొటెక్షన్ వ్యవస్థపై అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, పిల్లలకు రక్షణ, విద్య, ఆరోగ్యం, గౌరవంతో జీవించే హక్కులు ఉన్నాయని, ఈ హక్కులను కాపాడటం ప్రభుత్వం మాత్రమే కాకుండా సమాజం మొత్తం పాలుపంచుకోవాల్సిన బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలో ఇంకా బాల్య వివాహాలు నమోదవడం ఆందోళనకరమని పేర్కొన్న ఆమె, సమాచారం వచ్చిన వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో పర్యవేక్షణ బలోపేతం చేయాలని, బాల్య వివాహ నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సూచించారు. అలాగే హాస్టళు ,, ఆశ్రమాలు, పాఠశాలల్లో పిల్లలపై వేధింపులు, దుర్వినియోగం, నిర్లక్ష్యంపై జీరో టాలరెన్స్ విధానంతో వ్యవహరించాలని సూచించారు. స్మార్ట్ ఫోన్లు, సోషల్ మీడియా వినియోగం పెరిగిన నేపథ్యంలో పిల్లలు సైబర్ మోసాలు, అనారోగ్యకర ఆన్‌లైన్ గేమ్స్ ప్రభావానికి గురవుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ఆన్‌లైన్ ప్రవర్తనను గమనించాలని, వారు ఏ యాప్స్ వాడుతున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనే అంశాలపై అవగాహన తప్పనిసరి అని సూచించారు. బాలల అత్యవసర సమస్యల పరిష్కారానికి చైల్డ్‌లైన్ 1098 సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. పోక్సో చట్టం అమలు, బాల కార్మిక నిర్మూలన, %జూూ% బలోపేతంపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో చిన్నారుల రక్షణకు సమగ్ర చర్యలు చేపడుతున్నట్టుగా తెలిపారు. ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ ద్వారా ఇప్పటి వరకు మొత్తం 354 మంది చిన్నారులను గుర్తించి, డ్రాప్‌అవుట్ పిల్లలను బడిలో చేర్పిచే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. షీ టీమ్, భరోసా సెంటర్, ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ద్వారా కళాజాత బృందాల సహాయంతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నియంత్రణ కోసం పటిష్ట చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇప్పటి వరకు 83 పోక్సో కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. బడిబాట ప్రోగ్రాం కింద కెజీబీవీలు, పాఠశాలలు, భవిత కేంద్రాల్లో మరుగుదొడ్లు, భవనాలు, పెయింటింగ్ వంటి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. 70 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయని, వైద్య సేవల నాణ్యతను మరింత పెంచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ వివరించారు. విద్య, ఆరోగ్య విభాగాల పురోగతిని ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నిర్మల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంఛార్జి జిల్లా సంక్షేమ అధికారి ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో 31 సెక్టర్లలో 931 అంగన్వాడీలు, 0–6 ఏళ్ల పిల్లలకు సేవలు అందిస్తున్నాయని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 57 కేసులు నమోదు చేసి విచారణ జరిపామని తెలిపారు. డ్రాప్‌అవుట్ పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం జరిగిందని అన్నారు. 2023 నుంచి ఇప్పటివరకు 44 బాల్య వివాహ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. 120 పోక్సో కేసుల్లో పరిహారం అందించడం జరిగిందని అన్నారు. పాఠశాలల్లో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కళాజాత బృందాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నామని తెలిపారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్నవారిపై కేసులు నమోదు చేశామని, రక్షిత వాతావరణం కల్పించి బాల కార్మికులను పాఠశాలల్లో చేర్పించామన్నారు. గ్రామాల్లో బాల్య వివాహ నిరోధక కమిటీలు ఏర్పాటు చేసి, బాల్య వివాహాల పరిణామాలపై వాల్ పెయింటింగ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో బలశక్తి, అమ్మ రక్షిత కార్యక్రమాల పురోగతిని వివరించారు. అనంతరం కమిషన్ చైర్ పర్సన్, సభ్యులను శాలువా, జ్ఞాపికలతో కలెక్టర్ సత్కరించారు. అంతకుముందు పట్టణ కేజీబీవి, రిక్షా కాలనీ లోని అంగన్వాడీ కేంద్రాన్ని బాలల కమిషన్ బృందం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు వందన గౌడ్, అపర్ణ, సరిత, ప్రేమలత, వచన్ కుమార్, ఆదిలాబాద్, నిర్మల్ ఏఎస్పీ లు సురేందర్ రావు, అవినాష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, డిఎమ్ అండ్ ఎచ్,ఓ రాథోడ్ నరేందర్, నిర్మల్ డిఇఓ బోజన్న, ప్రోగ్రాం కోర్డినేటర్ డా.సౌమ్య, విద్యా, సంక్షేమ, వైద్యారోగ్య, పోలీస్, శాఖల అధికారులు, CWC సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భామ్ని బి లో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం.....


ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి నవంబర్ 21 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని బామ్ని బి గ్రామంలో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొవాలని దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేఓళ్ళ పోశెట్టి, దేవేందర్ మహిళా సంఘాల మహిళలు రైతులు పాల్గొన్నారు,

# పది దాటినా ఆఫీసుకు రాని ఉద్యోగులు

షాద్ నగర్ రూరల్ :అమృత్ తెలంగాణ: ఉదయం 10 దాటిన సంబంధిత ఉద్యోగస్తులు ఆఫీసులకు రావడం లేదు. ప్రభుత్వ సేవల కోసం వస్తున్న ప్రజలు అధికారుల కోసం నిరీక్షించాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. షాద్ నగర్ పట్టణంలోని షాద్ నగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఉదయం 10 దాటిన రిజిస్ట్రేషన్ అధికారితో పాటు సంబంధిత సిబ్బంది ఎవరు కూడా సమయపాలన పాటించకపోవడంతో కార్యాలయంలో కుర్చీలు ఖాళీగా కనపడటం చూసి ప్రజలు నివ్వెర పోతున్నారు. సకలానికి ఉద్యోగానికి రాకుండా ఇలా కాలయాపన చేస్తూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఉద్యోగస్తులు ఆలస్యంగా రావడం ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉదయం 10 దాటిన కనీసం కార్యాలయంలో జవాబు ఇచ్చేవారు కూడా కరువయ్యారని ఇలా ప్రభుత్వ ఉద్యోగాలను గాలికి వదిలేసి జీతాలు తీసుకుంటున్న ఉద్యోగస్తులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్న విషయం తెలియదా అని ప్రశ్నిస్తున్నారు. నిబంధనలు పాటించకుండా సమయపాలన లేని సబ్ రిజిస్టర్ కార్యాలయ ఉద్యోగుల నిర్లక్ష్య తతంగంపై ఉన్నతాధికారులు దృష్టిచారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది%ౌ%. గత నాలుగు రోజుల క్రితం పట్టణంలోనే ఐసిడిఎస్ కార్యాలయంలో సైతం 10:30 తర్వాత కూడా ఉద్యోగులు కార్యాలయానికి రాణి విషయం సైతం వెలుగు చూసింది. తాజాగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సైతం సేమ్ రిపీట్ అవ్వడం పట్ల ప్రజలు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు సమయపాలన పాటించని సిబ్బంది అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# బాధితులకు అండగా జిల్లా పోలీసులు ఉండేలా కర్తవ్యా బోధన.

సిబ్బందికి క్రమశిక్షణ నీతి నిజాయితీ తప్పనిసరి.
సమాజంలో పోలీసు కీర్తి ప్రతిష్టలు పెంచేలా విధుల నిర్వహణ చేపట్టాలి.
కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం కీలకము.
మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాల నిర్వహణ అరికట్టాలి
ప్రజారక్షణలో పోలీసు వ్యవస్థ అనునిత్యం పాటుపడాలి.
స్టేషన్ రికార్డులు, పరిసరాలు, పెండింగ్ కేసుల వివరాలపై పూర్తి సమీక్ష.
వార్షిక తనిఖీలలో భాగంగా రూరల్ పోలీస్ స్టేషన్ కార్యాలయ పరిశీలన.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ప్రజా రక్షణలో 24 గంటలు కృషి చేస్తున్న బలమైన శక్తిగా ఉండే పోలీసు వ్యవస్థ సిబ్బందికి క్రమశిక్షణ సమయపాలనతో పాటుగా, నీతి నిజాయితీలు తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. పోలీసు సిబ్బంది వ్యవస్థ కీర్తి ప్రతిష్టలను పెంచే విధంగా విధుల నిర్వహణ చేపట్టాలని సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా రూరల్ పోలీస్ స్టేషన్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించడం జరిగింది. మొదటగా సిబ్బంది ఏర్పాటుచేసిన గౌరవ వందనాన్ని స్వీకరించి, రూరల్ సీఐ కె ఫణిదర్, ఎస్ఐ వి విష్ణువర్ధన్ పూల మొక్క అందజేసి ఆహ్వానించారు. పోలీస్ స్టేషన్ ఆవరణ ను పరిశీలించి పరిశుభ్రతపై దృష్టి సారించాలని, పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో చెట్లను నాటుతూ పచ్చదనాన్ని పెంపొందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాలను పరిశీలించి వాటి స్థితిగతులను కేసు పరిస్థితిలను తెలుసుకున్నారు. పోలీసు సిబ్బంది కి కేటాయించిన వస్తువులను వారి సర్వీస్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ 24 గంటలు పనిచేసే వ్యవస్థలలో పోలీసు వ్యవస్థ కీలకమైనదని ప్రజల ధన,మాన, ప్రాణ రక్షణ బాధ్యతలను పోలీసు వ్యవస్థ చేపడుతుందని, దానిని సక్రమంగా నిర్వర్తించినప్పుడు పోలీసు కీర్తి ప్రతిష్టలు సమాజంలో ఉన్నత స్థాయికి చేరుతాయని తెలిపారు. మండల పరిధిలో ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలని, గ్రామాలను సందర్శిస్తూ వారికి సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ క్లబ్, పోలీసు అక్క, మహిళల భద్రత, షీ టీం, ముఖ్యంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ పూర్తి సమాచార సేకరణ చేపట్టి ప్రజలలో మమేకం కావాలని తెలిపారు. నూతన ఆవిష్కరణలను తెలుసుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసుల దర్యాప్తు పరిశోధనలు నిర్వహించాలని బాధితులకు సరైన సమయంలో న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల బాధ్యతగా వ్యవహరించి సిబ్బందిని కేటాయించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్వహించే వారిపట్ల, రౌడీయిజం, గుండాయిజం చేసేవారిపట్ల కఠినంగా వ్యవహరిస్తూ ఉండాలని తెలిపారు. ప్రజల కు ఇబ్బందులు కలిగించే వారి పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎంతటి వారినైనా ఉపేక్షించకూడదని తెలిపారు. బాధితులకు అండగా పోలీసు వ్యవస్థ ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. పోలీసులకు యూనిఫామ్ అనేది అందాన్నిస్తుందని, విధుల నిర్వహణలో చక్కటి యూనిఫామ్ ధరించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా అడ్డు కట్టవేసేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు రివార్డులను ప్రశంస పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కె ఫణిదర్, ఎస్ఐ వి విష్ణువర్ధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో హైమాస్ లైట్లు ఏర్పాటు పూర్తి ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 21: పట్టణంలోని 13వ, 17వ వార్డులలో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను గురువారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలకు రాత్రి వేళల్లో ఇబ్బందులు కలగకుండా హైమాస్ లైట్లను ఏర్పాటు చేస్తున్నట్లు జువ్వాడి నర్సింగరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అంతిమ విజయం ధర్మానిదే. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎంఎల్ఏ కల్వకుంట్ల విద్యా సాగర్ రావు.



మల్లాపూర్ అమృత్ తెలంగాణ నవంబర్ 21 మల్లాపూర్ ,సిర్పూర్, చిట్టాపూర్ సింగిల్ విండో చైర్మన్లు మళ్ళీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంఎల్ఏ కల్వకుంట్ల విద్యా సాగర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజల ద్వారా ఎన్నికైన చైర్మన్లను తొలగించి వారి స్థానంలో ఇన్చార్జి లను నియమించడం కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామికానికి ఇది నిదర్శనమని,దీంతో న్యాయ స్థానాన్ని ఆశ్రయించిన బి ఆర్ ఎస్ పార్టీ ,తిరిగి చైర్మన్లను విధుల్లోకి చేర్చుకునేల కృషి చేసిందని ఏ రోజుకైన అంతిమ విజయం ధర్మానిదేనని ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు బి ఆర్ ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ సండిరెడ్డి శ్రీనివాస్ ,బి ఆర్ ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్ ,ముఖ్య నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

# అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : గ్రామాల్లో నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు సైతం భాగస్వాములు కావాలని, అప్పుడే పనులు చురుగ్గా, నాణ్యతగా పూర్తి చేసుకోవచ్చని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా నియోజకవర్గానికి మంజూరు చేసిన కమ్యూనిటీ షెడ్ల నిర్మాణానికి భూమి పూజలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే సాత్నాల మండలంలోని సైదుపూర్ గ్రామంలో రూ. 5 లక్షల రూపాయలతో చేపట్టే కమ్యూనిటీ షెడ్ నిర్మాణానికి గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ... రూ 6 కోట్లతో 130 కమ్యూనిటీ షెడ్ల నిర్మాణానికి ఇటీవల



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

నిధులు మంజూరయ్యాయని తెలిపారు. వీటితో పాటు రూ. 25 లక్షల చొప్పున నాలుగు సార్ మేడి భవనాల నిర్మాణానికి సైతం కోటి రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. భూమి భూమి పూజ చేసిన పనులను అధికారులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజల సౌకర్యార్థం అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# రామరాజ్యం పేరుతో కేంద్రం మారణకాండ. అదివసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్.



అమృత్ తెలంగాణ ఖానాపూర్ నియోజకవర్గ న్యూస్ కేంద్ర ప్రభుత్వం రామరాజ్యం పేరుతో దేశంలో రాక్షస రాజ్యం సాగిస్తుందని. చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటించిన కుట్ర పూరితంగా మారణఖండ సృష్టిస్తుందని ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్. బాణావత్ గోవింద్ నాయక్ ధ్వజమెత్తారు. బూటకపు ఎన్కౌంటర్ల పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గిరిపుత్రులను చర్చలకు పిలిచి వారి సమస్యలపై చర్చించి పరిష్కారం చూపాల్సిన కేంద్ర బాధ్యత వదిలి అత్యంత క్రూరంగా హతమారుస్తోందని మండిపడ్డారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి. బేల మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా ప్రధానోపాధ్యాయులు సంజయ్ దేశముఖ్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకున్నట్లయితే వారు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగడానికి అవకాశం ఉంటుందని చెప్పి తెలియజేయడం జరిగింది. ఈరోజు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్సు సంబరాలలో ప్రభుత్వ తెలుగు విభాగం నుండి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేల, ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం విభాగం నుండి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంగిడి, ప్రభుత్వ రెసిడెన్షియల్ విభాగం నుండి కేజీబీవీ బేల ప్రైవేట్ విభాగం నుండి : విజ్ఞాన్ హైస్కూల్ బేల పాఠశాలలు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ కార్యక్రమం లో జన విజ్ఞాన వేదిక మండలి ఇన్చార్జి దాసరి బాబన్న ఉపాధ్యాయులు ఏలియా, కృష్ణ కుమార్, నితిన్ కుమార్, సత్యనారాయణ, సుగుణాకర్, సంజీవరెడ్డి, రాకేష్, సైదులు,ప్రేమ్ సింగ్, సుభాష్,వందన, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఉట్నూర్ మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే





అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ ఉట్నూర్ మండలం పాత ఉట్నూర్ కి చెందిన మాజీ ఏపీవో మెస్రం మనోహర్ భార్య ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు , మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముంజం లక్ష్మణ్ గారి సతీమణి క్యాన్సర్ తో బాధపడుతూ మరణించారు , మరియు బోయవాడ కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ జాదవ్ ప్రేమ గారి తనయుడు సాయికిరణ్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు , పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మేఘన్న అభయస్తం డబ్బుల అందజేత

వనపర్తి : అమృత్ తెలంగాణ: అనారోగ్యంతో ఇంటి యజమానిని కోల్పోయిన బాధిత కుటుంబానికి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అందజేస్తున్న అభయహస్తం డబ్బులను బాధిత కుటుంబానికి శుక్రవారం అందజేశారు. పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామానికి చెందిన చినగుంట కుర్మన్న (60) ఆరోగ్యం బాగాలేక గురువారం చనిపోయారు. ఈ విషయాన్ని అమ్మపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి తీసుకువెళ్లారు. కుర్మన్న కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ బి రమేష్ యాదవ్, సింగల్ విండో డైరెక్టర్ గౌని వెంకటేశ్వర రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సి ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు ఎస్ బాలు, సి యాదగిరి, సి శేఖర్, సి.రమేష్, దాసు, పృథ్వీ కుమార్, పిడుగు సత్యన్న, వడ్డే యాదయ్య, మిట్య నాయక్, గొడుగు శాంతన్న, వడ్డే మసన్న, పి.వెంకటేశ్, జీ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు నాసిరకం ఇసుక పోశారు..

తిమ్మాజిపేట : ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం నాసిరకం ఇసుక పోశారని లబ్ధిదారిరాలు అవేదన వ్యక్తం చేశారు. తిమ్మాజిపేట మండల కేంద్రానికి చెందిన బాలమ్మకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, ఇసుక కోసం కొందరిని అశ్రయించగా, వారు రూ.22 వేలు తీసుకుని బాగాలేని ఇసుక పోశారని ఆమె ఆవేదన చేశారు. ఆ సమయంలో తాను ఉంటే అలాంటి ఇసుకను పోసుకునే దాన్ని కాదన్నారు. మొత్తం దుబ్బ, మట్టి ఉందన్నారు. ఇదిలా ఉండగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు షేక్ ముభారక్ ఈ వ్యవహారం విడియే తీసి బయట పెట్టారు. అమే కు న్యాయం చేయాలని, నాన్యమైన ఇసుకను మళ్లీ అందించాలని డిమాండ్ చేశారు.

# పెండింగ్ భూభారతి దరఖాస్తులు పరిష్కరించాలి: కలెక్టర్

జోగులాంబ గద్వా :అమృత్ తెలంగాణ: పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులను నిబంధనల మేరకు వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో భూ-భారతి, మీ - సేవ దరఖాస్తులు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, ఎఫ్-లైన్ పిటిషన్లపై మండలాల వారీగా తహసిల్దార్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు అనుగుణంగా తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

వచ్చిన దరఖాస్తులు ఆరు నెలలు దాటిన వాటిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని వెంటనే పూర్తి స్థాయిలో పరిష్కరించాలన్నారు. ఆర్డీఓ, తహసీల్దార్ల లాగిన్‌లలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భూభారతి దరఖాస్తులలో ప్రభుత్వ భూములు లేదా కాలువలకు సంబంధించిన అంశాలు ఉంటే సర్వేయర్లు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీంచి నివేదిక సమర్పించాలన్నారు.

దరఖాస్తులను తిరస్కరించే ముందు స్పష్టమైన కారణాలను తెలియజేస్తూ రిజెక్ట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ కార్యాలయంలో ఆదాయం, కుటుంబ ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ తదితర సర్టిఫికెట్లు నిర్ణీత సమయంలో జారీ చేయాలన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని,పెండింగ్‌లో ఉన్న ఎఫ్-లైన్ పిటిషన్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (%బూ=%) ను ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. తహసిల్దార్లు తమ పరిధిలోని పాఠశాలలు, వసతి గృహాలను సందర్శిస్తూ ఉండాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాలు అందిస్తున్నారా లేదా పరిశీలిస్తూ ఉండాలన్నారు.

# రైతులకు న్యాయం జరిగేంత వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడుతూనే ఉంటాం.. జోగు రామన్న

అఖిలపక్షం రైతు సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారి దిగ్బంధం

స్వచ్ఛందంగా తరలివచ్చిన గ్రామాల రైతులు



ఎడ్ల బండి పైన మాజీ మంత్రి జోగు రామన్న



తరలి వచ్చిన రైతన్నలు



ధర్నా కార్యక్రమం మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : రైతు సంఘాలు అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన జాతీయ రహదారిపై రాస్తారోకో కార్యక్రమానికి రైతుల భారీ ఎత్తున తరలి రావడం జరిగింది. మాజీమంత్రి జోగు రామన్న గారు అఖిలపక్షాలతో కలిసి జాతీయ రహదారిపై బైఠాయించారు.. రైతు వ్యతిరేక విధానాలతో రైతులు పూర్తిగా నష్టపోతున్నారని తేమ నిబంధన, బయోమెట్రిక్, కిసాన్ కపాస్ యఫ్ ను, తొలగించే వరకు మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు కట్టుదిట్టం - సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్







అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హెచ్చరిక నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహన తనిఖీలను మరింత కట్టుదిట్టం చేసినట్లు జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ వంటి వాహనానికి సంబంధించిన తప్పనిసరి పత్రాలు వాహనదారులు తమ వద్ద ఉంచుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ పత్రాలు లేని వాహనాలను పోలీసులు సీజ్ చేయడంతో పాటు, సంబంధిత వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. జిల్లాలో ఇటీవల చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో, మద్యం సేవించి వాహనం నడపడం తీవ్ర నేరమని, అలాంటి వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష చూపబోమని ఎస్పీ హెచ్చరించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేసి కోర్టు ద్వారా శిక్షలు, జరిమానాలు విధించబడుతాయని హెచ్చరించారు.

# కృషితో లక్ష్యాన్ని సాధించవచ్చు: డిఆర్డిఏ ఈజీఎంఎం ట్రైనర్ మహేష్

జోగులాంబ గద్వాల : అమృత్ తెలంగాణ: భవిష్యత్తు తరానికి ఆషాకిరణాలు విద్యార్థులు. ఎలాంటి లక్ష్యాన్ని అయినా ధైర్యంగా కృషితో సాధించవచ్చునని డిఆర్డిఏ ఈజీఎంఎం ట్రైనర్ మహేశ్ విద్యార్థులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం గద్వాల్ లోని గవర్నమెంట్ ప్రాక్టీసింగ్ హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు సమయపాలన ప్రేరణ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రేపటి విజయం మీ చేతిలోనే ఉందని, మీ జీవితం ఒక పుస్తకం లాంటిది ఆ పుస్తకాన్ని ఎలా రాయాలో మీరే నిర్ణయించుకోవాలని విద్యార్థుల్లో ప్రోత్సాహాన్ని నింపారు. వైఫల్యం అనేది జీవితంలో గమ్యం కాదు. అదే విజయానికి తొలిమెట్టుగా భావించి, వైఫల్యాలను అధిగమిస్తూ లక్ష్యం వైపు సాగాలని అన్నారు. సమయం ఎంతో విలువైనదని, క్రమశిక్షణతో కూడిన జీవనశైలి కోసం సరియైన ఆహారం, నిద్ర, వ్యాయామం, ధ్యానం అనుసరించాలని,మొబైల్ ఫోన్స్, టీవీ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. గొప్ప వ్యక్తుల జీవితచరిత్రలను ఉదాహరణగా చెబుతూ విద్యార్థుల్లో ఉత్తేజాన్ని కలిగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వెంకట నరసయ్య, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# భూములు తీసుకున్నారు కానీ.. కంపెనీలు రాలేదు

ఇబ్రహీంపట్నం.అమృత్ తెలంగాణ: వెలిమినేడు గ్రామంలో ఎరోస్పేస్ కోసం ప్రభుత్వం రైతుల నుంచి భూములు తీసుకున్న ప్రభుత్వం కంపెనీలను మాత్రం ఏర్పాటు చేయలేక పోతోందని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. భూ నిర్వాసితులకు చాలీచాలని నష్టపరిహారంతో చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. వెలిమినేడు గ్రామ రైతుల పక్షాన జాగృతి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు అండగా నిలబడతామన్నారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని వెలిమినేడు గ్రామంలో శుక్రవారం పర్యటించారు.కవితకు వెలిమినేడు గ్రామ మహిళలు ఘన స్వాగతం పలికారు. మహిళలతో కలిసి బతుకమ్మలతో ఆడి పాడారు. కవిత బతుకమ్మ పాటలు ఆలపిస్తూ బతుకమ్మ ఆడారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు. అంతకు ముందు స్థానిక ఆలయంలో పూజలు నిర్వహించారు.

# కవ్వించి రెచ్చగొడుతున్న ఖిలాడీ గాళ్



మాస్ మహారాజా రవితేజ సరసన ఖిలాడీ చిత్రంలో నటించింది మీనాక్షి చౌదరి. తనదైన అందం నటనతో యువతరాన్ని మురిపించిన ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లోను అంతే స్పీడ్ గా ఉంది. నిరంతరం ఈ అందాల భామ వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. తాజాగా మరో హాట్ ఫోటోషూట్ మీనాక్షి సోషల్ మీడియాల్లో ప్రత్యక్షమైంది. మీనాక్షి ఈ ఫోటోగ్రాఫ్స్ లో టూ హాట్ గా కనిపిస్తోందంటూ బోయ్స్ కామెంట్లు చేస్తున్నారు. ఆమె అందానికి చలి జ్వరం ఖాయం! అంటూ ఫిదా అయిపోతున్నారు. మీనాక్షి తదుపరి హిట్ లో నటిస్తోంది. అలాగే కొలై అనే సినిమాలోను కథానాయికగా కనిపించనుంది. ఈ రెండు సినిమాల్లోను గ్లామర్ ఆవిష్కరణతో పాటు నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లో నటిస్తోందని సమాచారం. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుస చిత్రాలకు సంతకాలు చేస్తోంది. ఇరుగు పొరుగు భాషల్లోను లక్ చెక్ చేసుకుంటోంది. ఇక స్కిన్ షోకి ఏమాత్రం అభ్యంతరం చెప్పని మీనాక్షి ఫోటోషూట్లలోను అస్సలు తగ్గడం లేదు. పెద్ద తెరపై పెదవి ముద్దులకు అభ్యంతరం చెప్పనని స్టేట్ మెంట్ ఇచ్చిన ఈ భామకు అవకాశాలిచ్చేందుకు మన దర్శకహీరోలకు ఆసక్తి పెరిగింది. డార్లింగ్ ప్రభాస్ సరసన సలార్ లో నటించే అవకాశం ఉందని కథనాలొచ్చినా ఎందుకనో ఆ ఛాన్స్ మిస్సయ్యింది. కానీ భవిష్యత్ లో అగ్ర నాయికగా ఎదిగేందుకు అవసరమైన అన్ని క్వాలిటీస్ ఈ అమ్మడిలో దండీగా ఉన్నాయని ట్రేడ్ విశ్లేషిస్తోంది. మోడల్ కం నటి మీనాక్షి అందాల పోటీ టైటిల్ హోల్డర్. ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీలో హర్యానా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. అక్కడ ఆమె మిస్ గ్రాండ్ ఇండియాగా కిరీటాన్ని పొందింది. చౌదరి మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. 1వ రన్నరప్ గా కిరీటాన్ని పొందింది. 2021లో తెలుగు చిత్రం ఇచ్చట వాహనములు నిలుపరాదు తో తెరంగేట్రం చేసింది. మొదటి సినిమాతోనే ఆకట్టుకున్న ఈ బ్యూటీకి అవకాశాల పరంగా కొదవేమీ లేదు. అయితే సెలక్టివ్ గా కెరీర్ ని ముందుకు నడిపిస్తోంది.

# చిరు-ఓదెల ప్రాజెక్ట్.. నాని కామెంట్స్ విన్నారా?


దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఇంకా సెట్స్ పైకి వెళ్లని ఆ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అనౌన్స్మెంట్ తోనే చిరు- ఓదెల- నాని ప్రాజెక్ట్ పై ఫ్యాన్స్, ఆడియన్స్ వేరే లెవెల్ లో అంతా హోప్స్ పెట్టుకున్నారనే చెప్పాలి. అయితే ఆ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందోనని అంతా వెయిట్ చేస్తున్నారు. సినిమా ఎలా ఉండనుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మూవీ అప్డేట్స్ రావడం లేటు.. సోషల్ మీడియాలో అంతా వైరల్ చేస్తున్నారు. తాజాగా నాని.. తన అప్ కమింగ్ మూవీ హిట్-3 ప్రమోషన్స్ లో ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నారు. విజయ్ దేవరకొండ ప్యారడైజ్ మూవీ తర్వాత చిరంజీవి ప్రాజెక్ట్ పనులు స్టార్ట్ అవుతాయని నాని తెలిపారు. ప్యారడైజ్ మూవీ షూటింగ్ మరికొద్ది రోజుల్లో మొదలవుతుందని చెప్పారు. మెగాస్టార్



సినిమాను 2027లో విడుదల చేస్తామని వెల్లడించారు. సినిమాకు సంబంధించిన అన్ని అప్డేట్స్ మరికొద్ది రోజుల్లో ఇస్తామని నేచురల్ స్టార్ పేర్కొన్నారు. సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యాక.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, టైటిల్ వంటి మరిన్ని అప్డేట్స్ ను తప్పకుండా ఇస్తామని అన్నారు. అదే సమయంలో తాను చిన్నప్పటి నుంచి సత్యం థియేటర్ వద్ద చిరంజీవి సినిమా పోస్టర్స్ పెరిగానని చెప్పారు. ఆయనంటే తనకు మాటల్లో చెప్పలేని అభిమానముందని వెల్లడించారు. అదే సమయంలో ఇప్పుడు మెగాస్టార్ సినిమాకు నిర్మాతకు వ్యవహరిస్తుంటే.. ఒక బయోపిక్ తీస్తున్న ఫీలింగ్ కలుగుతుందని నాని అన్నారు. ఎప్పుడూ ఆ మూవీ కోసమే ఆలోచిస్తున్నానంటూ చెప్పారు. ఫ్యాన్ బాయ్ మూమెంట్ కోసం ఈగర్లీ వెయిటింగ్ అని తెలిపారు. దీంతో నాని కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. అయితే చిరంజీవి-శ్రీకాంత్ మూవీ స్టార్ట్ కావడానికి ఇంకా చాలా సమయం పడుతుంది. వచ్చే ఏడాది షూటింగ్ మొదలు కావచ్చు. కానీ నాని మాత్రం ఆ ప్రాజెక్ట్ పై ఫుల్ ఫోకస్ పెట్టినట్లు క్లియర్ గా తెలుస్తోంది. ఎంతైనా ఫ్యాన్ కదా అందుకేనేమో. మరి ఆ సినిమా ఎప్పుడు మొదలవుతుందో.. ఎప్పుడు వస్తుందో.. ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# అనుపమని పట్టించుకోరేంటి..? అదేంటి ఎందుకలా అంటే..

కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది అందాల అనుపమని టాలీవుడ్ లో పట్టించుకునే వారు కరువయ్యారు. అదేంటి ఎందుకలా అంటే.. కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది. అనుపమలోని ఈ మేకోవర్స్ కొంతమంది ఫ్యాన్స్ కి నచ్చినా కొంతమందికి మాత్రం రుచించలేదు. అయినా సరే ఒకసారి ఇష్టపడ్డాక తప్పదు కదా అనుకుంటూ ఆమెని అభిమానిస్తూ వచ్చారు. అదేంటో అందం అభినయం రెండు ఉన్నా కూడా అంపమకి లక్ కలిసి రాలేదు. తెలుగులో సినిమాలు చేసినా కూడా స్టార్ స్టేటస్ అందుకోలేదు. కెరీర్ లో సినిమాలు పడుతున్నా కొద్దీ స్టార్ హీరోలతో నటించే ఛాన్స్ అందుకోవాలి. కానీ అమ్మడి గ్రాఫ్ పడిపోతూ యువ హీరోలతో నటించే పరిస్థితి వచ్చింది. అఫోర్స్ ఆ సినిమాలు కూడా పాపులారిటీ తెచ్చే ఛాన్స్ ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆశించిన స్థాయిలో క్రేజ్ తెచ్చుకోలేదు. లాస్ట్ ఇయర్ తెలుగులో ఈగల్, టిల్లు స్క్వేర్ సినిమాలు చేసింది అమ్మడు. టిల్లు స్క్వేర్ సూపర్ హిట్ పడినా కూడా అమ్మడికి తర్వాత పెద్దగా ఛాన్స్ లు రాలేదు. ప్రస్తుతం అమ్మడు పరదా సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తో ఆడియన్స్ లో ఆసక్తి కలిగేలా చేశారు. ఇక



మరోపక్క కోలీవుడ్ స్టార్ చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ తో బిసన్ అనే సినిమా చేస్తుంది అమ్మడు. లాక్ డౌన్ అనే సినిమా కూడా చేస్తుంది అనుపమ. మలయాళంలో కూడా పెట్ డిటెక్టివ్ సినిమా చేస్తుంది అనుపమ. దానితో పాటు జె.ఎస్.కె ట్రూత్ షల్ ఆల్వేస్ అనే సినిమా చేస్తుంది. తమిళ, మళయాళ భాషల్లో పర్వాలేదు కానీ తెలుగులో మాత్రం అనుపమని పట్టించుకోవట్లేదు. రీసెంట్ గా డ్రాగన్ సినిమాతో తమిళంతో పాటు తెలుగులో కూడా సక్సెస్ అందుకుంది అనుపమ పరమేశ్వరన్. ఐతే టాలీవుడ్ లో అమ్మడికి ఛాన్స్ లు రాకపోవడానికి కారణం ఏంటన్నది తెలియట్లేదు. ఏది ఏమైనా అనుపమ విషయంలో తెలుగు మేకర్స్ ఏం ఆలోచిస్తున్నారు

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# దిశ స్టైలిష్ లుక్ ఎలివేషన్ సో హాట్!



దిశా పటానీ టెంప్టింగ్ ఫోజుల గురించి చెప్పాల్సిన పనిలేదు. యువతలో నిత్యం అమ్మడి హాట్ ఫోజులు హాట్ టాపిక్. డిజైనర్ సహా ఆల్ట్రా మోడ్రన్ బ్యూటీగానూ అమ్మడు అగ్గి రాజేస్తుంది. ఇటీవలే మిర్రర్ సెల్ఫీలో బ్యూటీ ఓ రేంజ్ లో సెగలు పుట్టించింది. తాజాగా అమ్మడి న్యూ లుక్ ఒకటి నెట్టంట కుర్రాళ్లలో గుబులు రేపుతుంది. స్టైలిష్ బ్రాండెడ్ జీన్స్ పై బ్లాక్ కలర్ స్కిన్ టైట్ వేర్ లో అగ్గిరాస్తుంది. చినుగుల జీన్స్ చుట్టూ గోల్డ్ కలర్ చైన్ న్యూవేర్ ని మరింత ఫోకస్డ్ గా ఎలివేట్ చేస్తోంది. అమ్మడి స్కిన్ టోన్ ని టాప్ మరింత ఆకర్షణీయంగా మలిచింది. అమ్మడి క్లీవేజ్ అందాలు.. ఆ నడుం ఒంపు సొంపులు కుర్రాళ్లకి కునుకు లేకుండా చేస్తున్నాయి. రెండు చేతులు పైకెత్తి..ఆ నడుముని కాస్త 45 డిగ్రీలు బెండు చేసిన ఫోజు వావ్ అనిపించలే. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. దిశ అభిమానులు ఆ అందాన్నితనవి తీరా చూసి ఆస్వాదిస్తున్నారు. ఇక కామెంట్ల వర్షానికైతే కొదవలేదు. ఎవరి స్టైల్లో వారు చెలరేగుతున్నారు. ఇక అమ్మడి కెరీర్ విషయానికి వస్తే 'లోఫర్' తర్వాత బాలీవుడ్ లో బిజీ అయిన సంగతి తెలిసిందే. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లు అందుకుని దూసుకుపోతుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com